Date: 03-10-2022

# TOPIC

## TEACHER, A NATION BUILDER

Yours faithfully.

Pallam. Pitchaiah
B.A; T.T.C.
Kakarlapally Bodu Colony
KAKARLAPALLY
Ho: No: 2-97.
Sathupally - (Md)
Pin: 507303.
Khammam. Dist
India.

Cell: 9347308967
9949761042

తేదీ: 04-10-2022



# పరిచయం

## తరగతి గదిలో పిల్లలకు నేర్పిన పాఠాలే దేశపురోగతికి సోపానం

పిల్లలను విజ్ఞాన వంతులుగా, సంస్కార వంతులుగా తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితంలో ఎంత ముఖ్యమైన వ్యక్తి. అతను తన జ్ఞానం, సహనం మరియు ప్రేమ ద్వారా విద్యార్థి జీవితానికి బలమైన పునాదిని అందిస్తాడు. అదే పునాది, పిల్లలు పెద్దవాళ్లు అయ్యేనాటికి దేశం అభివృద్ధి దిశగా అడుగు పెడుతుంది. ఉపాధ్యాయులు ఎల్లప్పుడు తమ విద్యార్థులు విజయం సాధించాలని, సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఉపాధ్యాయులు సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైన వ్యక్తులు. విద్యా మాయాజాలం ద్వారా సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంచే బాధ్యతలు తీసుకుంటారు. మన జీవితంలో వివిధ పనులు చేస్తున్నట్లు కనిపించే ప్రతి ఒకరి జీవితంలో ఉపాధ్యాయుడు ఒక ముఖ్యమైన జీవి. ఉపాధ్యాయుడు బోధించే బోధన ఉత్తమమైనదిగా ఉన్నప్పుడు నేర్చుకుంటున్న విద్యార్థులు, విద్యార్థి దశనుంచే ఉత్తమ పౌరుడుగా ఎదుగుతాడు. అందు వలన దేశం అభి

వృద్ధి జరుగుటలో తెరవెనుక నడిపించిన విద్యా విధానం, విద్యార్థులకు నేర్పిన జ్ఞానం ఇవి దేశానికి వెన్నెముక లాంటివి అని చెప్పవచ్చును.

ఉపాధ్యాయు ప్రతి విద్యార్థి నైపుణ్యాలను చూసి అదే విధంగా పిల్లలకు బోధిస్తారు. ఉపాధ్యాయుడు తమ విద్యార్థులకు కెరీర్ ఎంపిక పై నిర్ణయం తీసుకోవటంలో సహాయం చేస్తారు. పిల్లల భవిష్యత్తు, వర్తమానం రెండు టీచర్లే. జీవితాంత మంచి విద్యార్థిని సృష్టించి, మంచి సమాజాన్ని కూడా అభివృద్ధి చేస్తారు. మర్యాదల తో మాన మనుగడకు దోహద పడతారు. అందుకే ఉపాధ్యాయుడు దేశానికి, దేశ అభివృద్ధి కి ముఖ్యమైన వారుగా కనబడతారు. ఉపాధ్యాయుడు ఈ దేశంలో కొత్తదనంతో కనిపించాలంటే, వ్యాపారస్తు లు, డాక్టరు, ఇంజనీర్లు, టీచర్లు లను తయారు చేసి ఈ సమాజానికి ఎంతో ఉపకరిస్తున్నారు, దేశం అభివృద్ధి పథంలో ముందంజలో నడిపిస్తు న్నారు. ఉపాధ్యాయుడు ఎంత విలువలతో కూడా సమాజాన్ని, క్రమ శిక్షణాతాన్ని కోరుకుంటున్నారు

ఉపాధ్యాయుడు "బోధించే వ్యక్తి" మరియు "ఒక వ్యక్తికి తెలిసిన ఒక విషయం లేదా నైపుణ్యాగురించి క్రమబద్ధమైన సమాచారాన్ని అందించడం వలన పిల్లలు తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలు సమాజ ఎదుగుదలకు తోడ్పడతాయి. ఒక ఉపాధ్యాయుడు ఈ దేశాన్ని విజ్ఞానవంతమైనదిగా మార్చగల శక్తి ఉంది. ఎందువలన అంటే ఉపాధ్యాయుడు విద్యార్థులకు సమాచారాన్ని, మరియు జ్ఞానాన్ని అందిస్తాడు. ఉపాధ్యాయుడు ప్రేరేపకుడు, సలహాదారుడు మరియు మిత్రుడు. ఉపాధ్యాయుడు బోధన ప్రేరణ అనేది మెరుగైన విద్యార్థుల జీవితాలకు మార్గంగా ఉపకరిస్తుంది. జ్ఞానం మరియు అనుభవం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులను విజయానికి

ఉత్తమ దిశలో నడిపిస్తారు. అందువల్ల విద్యార్థులకు వారి విద్యా సంవత్సరాలలో నిరంతరం, దేశ భవిష్యత్తు మీరు మార్చే విధంగా తయారు కావాలి. దేశాన్ని గొప్ప చైతన్యవంతంగా చేయగలవారు మీ విద్యార్థులు అంటూ ప్రేరేపణ చేస్తాడు. పిల్లలు పెద్దవారయిన తరువాత ఈ దేశానికి మూల స్తంభాలాంటి వారు గా ఉంటారు.

అందుకనే ఉపాధ్యాయుడు నేర్పిన పాఠాలు, క్రమశిక్షణ మాత్రమే దేశ అభివృద్ధి ఎంతగానో తోడ్పడతాయి. దేశ భవిష్యత్తును మార్చగల శక్తి, మన ఉపాధ్యాయుడు పిల్లలకు తరగతి గదిలో నేర్పిన పాఠాలు మాత్రమే.

ప్రపంచ ఎదుగుదల గాని, నైపుణ్యం, జ్ఞానం, ఇవి మన ఉపాధ్యాయుడి చేతిలో ఉన్నాయి. ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఏది చెప్పితే అదే నేర్చుకుంటారు.

## ఉపాధ్యాయుడు సమాజంలో ముఖ్య పాత్ర.

ఉపాధ్యాయుడు సామాజికంగా విద్యను అభివృద్ధికి సహాయం చేయడం. ఉపాధ్యాయుడు సమర్థవంతంగా విద్యను నేర్పడం, కమ్యూనికేట్ చేయడం ద్వారా సూచనల కోసం ఒక దృష్టిని ఉద్భవించడం మరియు మద్దతు ఇవడం జరుగుతుంది. ఉపాధ్యాయులు సందర్భంలో ఇతరులకు మార్గదర్శకంగా, సాధనగా తమను తాము, సమర్థవంతమైన బోధన, అభ్యాస వాతావరణాన్ని కలుగచేసి, అందరికీ తెలియచేయాలి. వనరులని యోగంలో సమర్థవంతమైన నిర్వహణను సమన్వయం చేయాలి. ఉపాధ్యాయుడు సృజనాత్మకంగా, వృత్తిపరంగా శక్తివంతమైన, రోజువారి అవసరాలకు సహాయం చేయడానికి వివిధ మార్గాలను కనుగొనేంత పరిజ్ఞానం కలిగి, సమాజంలో ఉపాధ్యాయుడు ఒక ఉత్తముడుగా ఉండాలి. ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పినటువంటి విద్య, క్రమశిక్షణా మానవ మనుగడకు విజ్ఞానం పరంగా ఉపయోగపడతాయి.

# దేశం అభివృద్ధిలో
# ఉపాధ్యాయుల పాత్ర

మంచి ఉపాధ్యాయుడు కావడానికి కృషి అవసరం. మంచి దేశాన్ని తయారు చేయడానికి ఉపాధ్యాయుడు అవసరం. మంచి విద్యార్థులను తయారు చేయడానికి ఉపాధ్యాయుడు కావాలి. సమాజం మరియు విద్యార్థులు విద్య పై దృష్టి పెటాలి. ఉపాధ్యాయుడు నేర్పిన పాఠాల ద్వారా మన ఐక్యతా భావాన్ని, నిష్పక్షపాతంగా, ఉత్తమంగా ఉండాలి. ఉపాధ్యాయుడు నేర్పినటువంటి పద్ధతులు విద్యార్థి దశ నుండియే అలవర్చుకుంటే ఈ దేశంకు నీవు చాలా అవసరం అని గుర్తిస్తుంది. ఎల్లప్పుడూ ఉపాధ్యాయుడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి. మన భవిష్యత్తును ఉజ్వలంగా మార్చేందుకు వారు చేయగలిగినంతా చేస్తున్నారు. చీకట్లో ఉన్న అజ్ఞానాన్ని రూపుమాపి, ఉపాధ్యాయులు జ్ఞాన వెలుగుల వైపు ప్రయాణించే విధంగా తయారు చేస్తున్నారు. ఉపాధ్యాయుడు నేర్పిన పాఠాల ద్వారానే, దేశ పురోగాభివృద్ధి, సైన్స్ మరియు టెక్నాలజీ, విజ్ఞానం పెంపొందినది.

జీవితాలలో మార్పును తీసుకొచ్చేది ఒక ఉపాధ్యాయుడు మాత్రమే. ఉపాధ్యాయుడు దేశానికి శక్తివంతమైన సమూలం, చాలా మంది వ్యక్తులను జీవితాలను తాకడం, సానుకూలంగా ప్రభావితం చేయగల సామర్థ్యం. వందల, వేల మందికి విద్యార్థులు సుదీర్ఘమైన విద్యాభ్యాసం చేసి, మంచి అలవాట్లు అలవర్చుకునేట్లు చేసి ఉపాధ్యాయుడు ఈ దేశానికి అప్పు చెప్పుతాడు.

ఉపాధ్యాయుడు నేర్పిన పాఠాల విధానంలో సమాజానికి గొప్ప పనులు చేయడానికి, బలమైన కుటుంబాన్ని పెంచడానికి లేదా సంతోషంగా జీవించడానికి ఉపయోగకరంగా ఉన్నాయి. తరగతి గదిలోనే కాకుండా సమాజంలో కూడా ఉపాధ్యాయుడు పాత్ర చాలా ముఖ్యమైనది. రాబోయే తరానికి అందించడానికి వారి తరం నుండి జ్ఞానం మరియు నైపుణ్యాలను పొందడం, అందించడం ఉపాధ్యాయుల బాధ్యత.

గురువు మానవ మనుగడకు మరియు దాని జీవితానికి భరోసా ఇస్తాడు.

## ఉపాధ్యాయుడు తనవంతు బాధ్యగా ఎక్కువ. పని చేయుటు ⑧

స్పష్టమైన అంచనాలు మరియు పర్యవసానాలను ఏర్పరచండి. నియమాలు మరియు విధానాలు స్థాపించబడిన తరువాత ఉపాధ్యాయుడు మంచి పని తీరును మెచ్చుకోవటం. సమర్థవంతమైన ఉపాధ్యాయుడుగా ఉండుట చాల ముఖ్య లక్షణం. విద్యార్థుల పట్ల అధిక నిరీక్షణ కలిగి ఉండటం గొప్ప విషయం. అందువల్ల ఉపాధ్యాయుడు వారి జీవితంలో బోధించే మరియు ఆచరించే వాటి మధ్య స్థిరత్వాన్ని కొనసాగించాలి. ఉపాధ్యాయుడు తన అధికారాన్ని తప్పని సరిగా ఉపయోగించాలి. అభ్యాసానికి అనుకూలమైన సురక్షితమైన వాతావరణాన్ని ప్రోత్సహించాలి. అయితే క్రమశిక్షణ లేదా బోధనయొక్క ఏదైన అంశం - ప్రేమ లేకుండా పనికి రాదు. విద్యార్థుల బలాలు మరియు బలహీనతలను గమనించి, విద్యార్థి వారి పూర్తి సామర్థ్యానికి ఎదగడంలో సహాయపడాలి. సమర్థవంతమైన సంబంధాన్ని పెంపొందించుకోవడానికి కృషి చేసినప్పుడు వారు తమను తాము మెరుగు పడతారు. దీని వలన సమ సమాజం మరియు వ్యక్తిగతంగా బాధ్యత పెరుగుతుంది. విజ్ఞానం అంతా వృద్ధి చెందిన దేశాలలో చూసుకుంటే, ఇప్పుడు మన చెప్పుకున్న విషయాలను అమలు జరుపుకోవడం జరిగినది

ప్రగతి పథంలో నడవడానికి ఉపాధ్యాయుడు ముఖ్యమైన వ్యక్తిగా కల్పిస్తాడు. జ్ఞాన సముపార్జన గావించి యున్నాడు.

మనం – మన సమాజం కూడా జ్ఞానవంతులుగా
ఉన్నాము. ఉపాధ్యాయుడు మనకు ముఖ్యానిగా పని
చేస్తే, మనం గ్రహణ శక్తి కలిగి చురుకుగా ఏ
కార్యక్రమములో నైనా పాలు పంచుకుంటే దేశానికి
కొంత మేలు జరుగుంది. మెరుగు పడుతుంది. ఉపాధ్యా
యుడు గా పాఠశాలలో పిల్లలో జ్ఞానం పెంపొం
దించటం, ప్రజలలో జీవన శైలిలో అవగాహన
కల్పించడం వారిది. మనలో మార్పు సంతరించు
కున్నప్పుడు క్రమశిక్షణ, జ్ఞానం, జీవన విధానం
మారుతుంది: ప్రగతి చెందిన పట్టణాలు, దేశాలు
రాష్ట్రాలు కూడా అక్కడ ప్రజలు నియమనిబద్ధ
తగా జీవించాలి. ఉపాధ్యాయుడుగా సమసమా
నిర్మాణంలో బాధ్యతగా పని చేయడం ముఖ్యం.

ఈ దేశం అభివృద్ధి చెందే విధానంలో
ఉపాధ్యాయుడిది కీలక పాత్ర సంతరించుకుంది.
సమాజ అభివృద్ధి కాని, విజ్ఞానం కాని, సైన్స్ & టెక్నాలజీ
కాని పాఠశాల తరగతి గదిలోంచి పుట్టుకొస్తాయి.

ఇది నిజమైన సత్యం ..... తరతరాలుగా
జరుగుతున్నది- పిల్లలు పెద్దవాళ్లైతే గ్రామం, పట్టణం, రాష్ట్రం, దేశం.

# ఉపాధ్యాయుడు పరిపూర్ణత
(CONCLUSION)
## ముగింపు

ఉపాధ్యాయుడు నిరంతరం దేశం అభివృద్ధి కొరకు, విజ్ఞానం కోసం, విద్యాకోసం కృషి చేస్తున్నారు. నిర్విరామంగా ఉపాధ్యాయుడు విద్యను నేర్పుకుంటూ, అభివృద్ధి దేశాలకు సమాన స్థాయిలో సైన్స్ & టెక్నాలజీలో ముందుకు వెళ్తున్నారు. ఇది ఉపాధ్యాయులందరకు గర్వకారణమని చెప్పవచ్చు. ఉపాధ్యాయులు నిస్సందేహంగా మన సమాజంలో అత్యంత ముఖ్యమైన సభ్యులు. వారిని మన ప్రపంచ పౌరులుగా విజయంకోసం ఏర్పాటు చేసుకుందాం. జీవితంలో బాగా పని చేయడానికి మరియు విజయం సాధించడానికి వారిని ప్రేరేపించారు. ఉపాధ్యాయులు నిజంగా సమాజానికి, వెన్నెముక వారు పిల్లలకు రోల్ మోడల్స్, మార్గదర్శకుల్ని మరియు అంకిత భావాన్ని అందిస్తారు. యువతకు విద్య యొక్క శక్తిని అందిస్తారు. ఉపాధ్యాయుల వల్ల దేశాలు సామాజికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతున్నాయి. మీ సంఘం ఏదైనా గొప్ప విజయాన్ని సాధిస్తే దాని గురించి ఆలోచించి దానిని సాధ్యం చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేయండి.

రచయిత.
యల్లం. పిచ్చుంరప్ప
B.A., T.T.C
కాకర్లపల్లి బోడు కాలని, కాకర్లపల్లి.
H. No:2-97. సత్తుపల్లి (మం)-507303
ఖమ్మం జిల్లా.
తెలంగాణ రాష్ట్రం - ఇండియా.

Cell: 9347308967
9949761042